18వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

శనివారం 16 నవంబర్ 2024 | పేజీలు : 10

సౌత్ కొరియా పర్యటనలో భారత దేశ రాయబారి అమిత్ కుమార్‌ను

## కలిసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన బృందం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్( నవంబర్ 15)ః సౌత్ కొరియా దేశ పర్యటనలో భాగంగా శుక్రవారం భారత దేశ రాయబారి అమిత్ కుమార్‌ను తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి.నరసింహా చార్యులు కలిశారు. మిగతా 3లో

## మహిళలు ఆర్థికంగా రాణించాలి

- ఎఫ్‌సీఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ -ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 15): సమాజంలో మహిళలు అన్ని రంగాలతో పాటు ఆర్థిక పురోగతి సాధించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎఫ్‌సీఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎఫ్‌సీఎన్ ఫౌండేషన్ నిర్వాహకులు చేస్తున్న సామాజిక సేవలను అభినందించారు. 135 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లను అందించి వారి ఆర్థికంగా బలపరిచేందుకు కృషిచేయడం అభినందనీయమన్నారు. ఫౌండేషన్‌కు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సీఎన్ ఫౌండేషన్ నిర్వాహకులు గీత, థామస్, కాంగ్రెస్ నాయకులు అగ్గనూరు విశ్వం, కొంకళ్ల చెన్నయ్య, యాదయ్య యాదవ్, బాల్‌రాజ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, ఇబ్రహీం, ముబారక్, సుదర్శన్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, ప్రభాకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో

# ప్రజా ప్రతినిధుల, టౌన్ ప్లానింగ్ అధికారుల దాష్టీకం

- సామాన్యుడు ఇల్లు నిర్మించుకోవాలంటే అనుమతులతో పాటు ప్రజా ప్రతినిధుల, అధికారుల చేతులు తడపాల్సిందే
- తడపకపోతే కూల్చివేస్తామంటూ బెదిరింపులు
- దిక్కుతోచని స్థితిలో సామాన్యులు
- ఉన్నతాధికారులు స్పందించి బీజేఎంసీపై దృష్టి పెట్టాలని కోరుతున్న స్థానికులు




గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 15) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అక్రమాలు రోజురోజుకు పెచ్చుమీరుతున్నాయి. అవినీతి తిమింగళాలు సామాన్య ప్రజలను టార్గెట్ చేసి లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నారు. అడిగే వారు, చెప్పేవారు ఎవరూ లేకపోవడంతో అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారు. మిగతా 2లో




మంజూరై యేండ్లు గడుస్తున్నా..

## నిర్మాణానికి నోచుకోని ఆరోగ్య ఉపకేంద్రాలు

- గత ప్రభుత్వ హయాంలో అవురుపల్లి, అప్పారెడ్డిపల్లిలో రెండు సబ్‌సెంటర్లు మంజూరు
- యేడాదిన్నర కిందట అప్పటి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ రెండు సబ్‌సెంటర్ల నిర్మాణానికి భూమిపూజ
- నిర్మాణ పనులు అతీగతిలేక నిరాశకు గురవుతున్న ఆయా గ్రామాల పేద, మధ్యతరగతివర్గాల ప్రజలు
- కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సబ్‌సెంటర్లు నిర్మించేలా ఎమ్మెల్యే కసిరెడ్డి చొరవచూపాలంటున్న స్థానికులు



గత ప్రభుత్వ హయంలో సబ్‌సెంటర్ నిర్మాణానికి ఏర్పాటుచేసిన శిలాఫలకం

మాడ్గుల, మేజర్ న్యూస్ (నవంబర్ 15): గ్రామీణ పేద, మధ్య తరగతివర్గాల ప్రజలకు ప్రభుత్వ వైద్యాన్ని చేరు వచేయాలన్న లక్ష్యంతో గతకొన్నేండ్ల కిందట అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం మాడ్గుల మండలంలోని అవురుపల్లి, అప్పా రెడ్డిపల్లి గ్రామా లకు ఎస్‌హెచ్‌ఎం నిధులు ఒక్కో సబ్‌సెంటర్‌కు 20లక్షల రూపాయల నిధులతో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలను మంజూరుచేసింది. కాగా అప్పటి మండల, గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయ కులు, సంబంధితశాఖల అధికారులతో కలిసి 2023 జూలై 30న గత కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ అవురుపల్లి గ్రామ పంచాయతి పక్కన సింగం పల్లి రహదారికి ఆను కొని ఉన్న స్థలంలో మిగతా 2లో

గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు

## ప్రభుత్వ పథకాలను అమలు పరచాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 15)ః గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ప్రభుత్వ పథకాలను అమలు పరచాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శుక్రవారం ధర్తీ ఆబ భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గిరిజన గౌరవ దినోత్సవ సమరోహం కార్యక్రమాన్ని నిర్వహించారు. మిగతా 3లో

## మెడికల్ మాఫియా.. ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు..

- నియమ నిబంధనలకు ఎగతాళి - పట్టించుకోని ఔషధ నియంత్రణ విభాగం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 15)ః మేడ్చల్ నియోజక వర్గ మండలాల్లో మెడికల్ మాఫియా రోజురోజుకూ రెచ్చిపోతూ, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోంది. నిబంధనలకు విరుద్ధంగా మందుల విక్రయాలు జరుగుతుండగా, మెడికల్ షాపుల నిర్వహణలో అనేక అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. మిగతా 3లో



### బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో

# ప్రజా ప్రతినిధుల, టౌన్ ప్లానింగ్ అధికారుల దాష్టీకం



**మొదటిపేజీ తరువాయి...** వారిని నిరోధించాల్సిన అధికారులు సైతం అక్రమాలను ప్రోత్సహిస్తుండటంతో సామాన్యుడే చివరకు నష్టపోతున్నాడు. కార్పోరేషన్ పరిధిలో సామాన్యుడు పైసా పైసా కూడబెట్టి చిన్న రేకుల గదిని కట్టుకోవాలన్నా స్థానిక కార్పొరేటర్‌లకు, టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులకు లక్షల రూపాయలు చెల్లించి ప్రసన్నం చేసుకోవాల్సిందే. చెల్లించని పక్షంలో ఆ నిర్మాణం అక్రమ నిర్మాణమని కూల్చివేస్తారు. టౌన్ ప్లానింగ్ అధికారులు అడిగినంతా ఇస్తే అక్రమ నిర్మాణం కూడా సక్రమ నిర్మాణం అవుతుండటం కార్పోరేషన్‌లో విశేషం. కార్పొరేటర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు కలిసి నిర్మాణదారుడి రక్తం పిండి డబ్బులను వసూలు చేసి జేబులు నింపుకుంటున్నారు. కార్పోరేషన్‌లో అడ్డుకునే వారు లేకపోవడంతో వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. సాధారణంగా ఇళ్లు కట్టాలంటే ప్రభుత్వ వెబ్‌సైట్ టీఎస్ బీ పాస్‌లో నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకొని నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది. ఇలా నిర్మాణం చేసే క్రమంలో చిన్న చిన్న తప్పిదాలను భూతద్ధంలో చూపి నిర్మాణదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. నిర్మాణదారుడు అధికారులను, స్థానిక ప్రజా ప్రతినిధులను ఎదుర్కోలేక తనలో తాను కుంగిపోయి వారు అడిగినంత ముట్టజెప్పాల్సి వస్తుంది. ఒక వేళ ఇంటి నిర్మాణదారుడు వారు అడిగింది ముట్టజెప్పకపోతే.. ఒక్క సారిగా నిర్మాణదారుడు చేపట్టే నిర్మాణం అక్రమ నిర్మాణంగా మారిపోతుంది. నిర్మాణదారుడు నిబందనలను తుంగలో తొక్కి నిర్మాణాలు చేపడుతున్నట్లు, వెంటనే పనులను నిలిపివేయాలని అడ్డుకోవడం కార్పోరేషన్‌లో ఓ పరిపాటిగా మారిపోయింది.

తెగిస్తే బెదిరింపులు...!– ఓ బాధితుడి ఆవేదన

కార్పోరేషన్ పరిధిలో తెగించి నిర్మించేందుకు యత్నించిన బాధితుడు మాట్లాడుతూ.. తాను కార్పోరేషన్ 200 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి అందులో ఒక చిన్న రేకుల గదిని నిర్మించుకున్నానని తెలిపారు. ఈ నిర్మాణం చేపట్టే క్రమంలో కార్పోరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారి వచ్చి ఈ నిర్మాణానికి అనుమతులు లేవని పనులను నిలిపివేయాలని లేని పక్షంలో తమ సిబ్బంది వచ్చి కూల్చివేస్తారని హెచ్చరించారని ఆవేదన చెందారు. ఒక రోజు తర్వాత అదే అధికారిని నిర్మాణదారుడు వెళ్లి కలిసి తాను చిన్న రేకుల గదిని నిర్మించుకుంటున్నానని, తన వద్ద అనుమతులు తీసుకునే స్తోమత లేదని బాధితుడు చెప్పడంతో టౌన్ ప్లానింగ్ అధికారి స్పందించి రూ.50 వేలు చెల్లించి పనులు కొనసాగించుకోవాలని తెలిపారు. అన్ని డబ్బులే ఉంటే తాను అనుమతులే తీసుకునేవాడినని, ఆ డబ్బులు లేకనే చిన్న రే కుల గదిని నిర్మించుకుంటున్నానని, కాళ్లా వేళ్లా పడి నిర్మాణదారుడు ప్రాధేయపడినా టౌన్ ప్లానింగ్ అధికారి మాత్రం కనిపించలేదు. రూ.50 వేలు చెల్లించాలని హుకుం జారీచేశాడు. చివరకు నిర్మాణదారుడు ఏం చేయాలో తోచక అధికారికి రూ.25 వేలను ముట్టజెప్పడంతో పనులను పూర్తి చేయడానికి సహకరించినట్లు నిర్మాణదారుడు తన బాధను వెళ్లగక్కాడు.

కార్పోరేటర్ల జులూం...?

మరో సంఘటనలో టీఎస్ బీపాస్ అనుమతులు తీసుకొని నిబంధనలకు లోబడి నిర్మాణదారుడు నిర్మాణాన్ని చేపడుతుంటే స్థానిక కార్పొరేటర్ భర్త అడిగిన డబ్బులు చెల్లించనందుకు నిర్మాణదారుడికి బహిరంగంగా బెదిరింపులకు దిగాడు. ఈ విషయాన్ని బాధితుడు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో కార్పొరేటర్ భర్త బెదిరింపులకు నిర్మాణదారుడు తలవంచక తప్పలేదు. కార్పోరేషన్‌లో ఓ సామాన్యుడు ఇల్లు కట్టుకోవాలంటే భయపడాల్సిన పరిస్థితులను ప్రజా ప్రతినిధులు, టౌన్ ప్లానింగ్ అధికారులు సృష్టించారు. ఇప్పటికైనా మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు కార్పోరేషన్‌పై దృష్టి పెట్టి వీరి ఆగడాలను అడ్డుకోవాలని, లేకపోతే సామాన్యుడు ఇళ్లు కట్టుకోలేని పరిస్థితి నెలకొంటుందని నిర్మాణదారులు వాపోతున్నారు.

## ఏడాది కాలంలోనే 5 ప్రభుత్వ ఉద్యోగాలు

▶▶ భర్త సత్తా చాటిన వివాహిత ▶▶ గ్రూప్ 4లో ఉద్యోగం సాధించిన మహిళా



కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 15) ఒక్క ప్రభుత్వ ఉద్యోగం సాధించటమే గగనమైన ఈ రోజుల్లో.. ఓ వివాహిత ఏకంగా 5 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. ఓ వైపు కుటుంబ బాధ్యతలు, తన పిల్లల చదువులు చక్కబెడుతూనే భర్త ప్రోత్సాహంతో ఏడాది కాలంలోనే ఐదు ఉద్యోగాలు సాధించింది. ఉన్నత చదువులు చదివిన ప్రతి ఒక్కరూ మంచి ఉద్యోగం సాధించి జీవితంలో స్థిరపడాలని అనుకుంటారు. ఇక ప్రభుత్వ ఉద్యోగానికి డిమాండ్ ఏ మేరకు ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. పోస్టులు వేలల్లో ఉంటే అభ్యర్థులు లక్షల్లో ఉంటారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో తమ కలల ఉద్యోగం సాధించేందుకు ప్రతి నిత్యం అలుపెరుగకుండా తీవ్రంగా శ్రమిస్తారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా కష్టపడి చదువుతుంటారు. ఇంత కష్టపడినా.. ఉద్యోగ వేటలో అందరూ సక్సెస్ కాలేకపోవచ్చు. ప్రస్తుతం ఉన్న కాంపిటీషన్ బట్టి ఒకటికి రెండు మూడు సార్లు ప్రయత్నిస్తే కాని ప్రభుత్వ ఉద్యోగం రాని పరిస్థితితులు నెలకొన్నాయి.కానీ రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం, నేదునూరు గ్రామానికి చెందిన ఎండి.అర్ఫా మాత్రం ఒకటి కాదు, రెండు కాదు. ఏకంగా 5 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. ఏదాది కాలంలోనే ఈ ఐదు ఉద్యోగాలు సాధించటం గమనార్హం. మార్చిలో 2024 లో వెలువడిన తెలంగాణ గురుకుల ఫలితాలలో డిగ్రీ, ఇంటర్ లెక్చరర్ పోస్టుల తో పాటు పిజిటి, టీజీటీ ఉపాధ్యాయ ఉద్యోగాలను సాధించింది. మైనార్టీ గురుకుల కళాశాలలో డిగ్రీ గణిత శాస్త్రం లెక్చరర్ గా కొనసాగుతూనే గ్రూప్ 4 పరీక్ష రాసి ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తన భర్త ఎండి సల్మాన్ ప్రభుత్వ ఉపాధ్యాయునిగా కొనసాగుతూ తనను ప్రోత్సహించినందుకే ఈ ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. పట్టుదల ఉంటే దేనినైనా సాధించవచ్చని ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

## మణికొండలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే



మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 15)ః మణికొండ మున్సిపల్‌లోని 6వ వార్డులోని బాయూత్ కాలనీ, ఖిద్రా ఎంక్లూవ్, 7వ వార్డులోని వైఎస్ఆర్ కాలనీ, 8వ వార్డులోని అల్కాపూరి టౌన్షిప్ యందు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీ య కుల సర్వేకార్యక్రమం నిర్వహించి స్థాణికుల వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్, ఎఈఈ. సంజయ్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు





యాచారం, మేజర్ న్యూస్ ( నవంబర్ 15 ): యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామానికి చెందిన బిలకంటి శేఖర్ రెడ్డి, బి ఎన్ రెడ్డి ట్రస్ట్ స్థాపించి సమాజ సేవ, సమాజోద్దారణ కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తున్నారు. శుక్రవారం శేఖర్ రెడ్డి పుట్టిన రోజు సందర్బంగా మండల ప్రజలు, గ్రామస్తులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నందివనపర్తి గ్రామ యువకులు, గ్రామస్తులు శేఖర్ రెడ్డి పేరు మీద స్థానిక ఓంకారేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, యాచారం ప్రభుత్వ దావఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అనాథ ఆశ్రమంలో ప్రత్యేక భోజనాలు ఏర్పాటు చేసి, అనాథలకు భోజనాలు వడ్డించారు. ఈ సందర్బంగా గ్రామస్థులు మాట్లాడుతూ... శేఖర్ రెడ్డి తమ గ్రామంలో జన్మించడం తమ అదృష్టమని, ఆపదలో వున్న వారు అన్నా, అని పిలిస్తే అర్ధరాత్రి అయినా స్పందించే గొప్ప మనసున్న మహరాజు, కష్టాల్లో కరుణించే దయా హృదయం కలిగిన వ్యక్తి, గ్రామ ప్రజల బాగోగులే కాకుండా బి ఎన్ ఆర్ ట్రస్ట్ పేరుతో ఎంతో మందిని ఆదుకుంటున్న మచ్చలేని గొప్ప వ్యక్తిత్వం మా అన్న శేఖరన్నది అని కొనియాడారు. ఆయురారోగ్యాలు, భగవంతుని కృప, కటాక్షాలు ఆయనపై ఉండాలని వేడుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### మంజూరై యేండ్లు గడుస్తున్నా..

## నిర్మాణానికి నోచుకోని ఆరోగ్య ఉపకేంద్రాలు

**మొదటిపేజీ తరువాయి...** సబ్‌సెంటర్ నిర్మాణానికి శిలాఫలకం ఏర్పాటుచేయించి భూమిపూజ చేశారు. అదే విధంగా అప్పారెడ్డిపల్లి గ్రామపంచాయతిలో సబ్‌సెంటర్ నిర్మాణానికి భూమిపూజ చేసి యేడాదిన్నర కాలం గడుస్తున్నా నేటికి రెండు సబ్‌సెంటర్లు నిర్మాణ పనులకు నోచుకోక గత ఎమ్మెల్యేచే ఏర్పాటుచేయబడ్డ శిలాఫలకాలు వెక్కిరిస్తూ దర్శనమిస్తున్నాయి. అంతేగాకుండ గ్రామీణ పేదల సౌలభ్యం కొరకు గత ప్రభుత్వం మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలకు మంజూరుచేసిన పల్లె దవాఖానల ఏర్పాటు సైతం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారై పేదలకు స్థానికంగా ప్రభుత్వం వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో గ్రామాల్లో వైద్య సేవలు విస్తరించేలా, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా గత ప్రభుత్వం మంజూరుచేసిన పల్లె దవాఖానలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఏర్పాటుచేయడంతో పాటు పల్లె దవాఖనాల ఏర్పాటుకు అవసరమైన వైద్యులు, వైద్య సిబ్బందిని కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు. అంతేగాకుండ మాడ్గుల మండలంలోని అవురుపల్లి, అప్పారెడ్డిపల్లిలకు మంజూరైన పిహెచ్‌సి ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే విడుదల చేసేలా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవచూపాలని స్థానికులు కోరుతున్నారు.

## శ్రీరామ కాలనీ శివాలయంలో కార్తీక శోభ






జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 15):కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో కార్తీక శోభ సంతరించుకుంది. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని శ్రీరామ కాలనీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తులు ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు, దీపారాధనలు నిర్వహించారు. శివాలయం కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ కాలనీకి చెందిన కొంతమంది యువకులు స్వామివారికి త్రిశూలం,ఓంకారాన్ని తమ సొంత డబ్బులతో చేయించి కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం సాయంత్రం ప్రదోష వేళలో మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో కార్తీక దీపాలను వెలిగించారు.

## బీజేఎంసీలో ఎన్యుమరేషన్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్‌చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 15) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వేను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించడం జరుగుతుందని వివరించారు. కార్పోరేషన్ పరిధిలోని ఐదవ డివిజన్ కపిలానగర్, 14 వ డివిజన్లలోని గిరిధారి, 16 వ డివిజన్ లక్ష్మినగర్ కాలనీలలో ఆయన పర్యటించి ఎన్యుమరేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో ప్రజలు సర్వేకు సహకరించాలన్నారు. ఎన్యుమరేటర్లు ప్రజల వద్దకు వెళ్లినప్పుడు సర్వే గురించి వివరిస్తూ వివరాలను సేకరించారు. సేకరించిన వివరాలను రికార్డులలో సక్రమంగా నమోదు చేయాలన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారులను అడిగి నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ మాఫియా.. ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు..




**మొదటి పేజీ తరువాయి...** కీసర, షామిర్ పేట, మేడ్చల్, మూఢుచింత లపల్లి, ఘట్కేసర్, మేడిపల్లి మండలాల్లో అనుమతులు ఉన్న మెడికల్ షాపులు వందల సంఖ్యలో ఉన్నప్పటికీ, అనేక షాపులు నిబంధనలు అతిక్రమిస్తూ పని చేస్తుండటం కలకలం రేపుతోంది.

**పేదల అవసరాన్ని – లాభాల కోసం దోపిడీ:**

కొన్ని మెడికల్ షాపుల యజమానులు పేదల అవసరాన్ని తమ లాభాల కోసం వాడుకుంటూ, ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులు విక్రయిస్తున్నారు. డాక్టర్ల సలహాల్లాంటి బాధ్యతారహిత ప్రకటనలు చేస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు న్నారు. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిం చడంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

**అద్దె సర్టిఫికెట్లతో మెడికల్ నిర్వహణ:**

ఫార్మాసిస్టులు లేకుండానే మెడికల్ షాపులు నడుపుతున్న ఉదంతాలు విస్తరిస్తున్నాయి. బీ ఫార్మసీ లేదా సంబంధిత కోర్సు పూర్తి చేసిన వారి సర్టిఫికెట్లు అద్దెకు తీసుకుని లైసెన్సులు పొందడం ద్వారా ఈ అక్రమ వ్యాపారాలు సాగిస్తున్నారు. ఫార్మాసిస్టుల గైర్హాజరీ వల్ల మందుల సరైన వినియోగంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.




**అధికారుల నిర్లక్ష్యం– ప్రజల ఆగ్రహం:**

ఔషధ నియంత్రణ విభాగం అధికారులు ఈ అక్రమాలపై చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తోంది. మెడికల్ షాపుల్లో నిబంధనలను అమలు చేయడంలో విఫలమైన అధికారులు ప్రజల ఆరోగ్యాన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ సంబంధిత విభాగాలను అప్రమత్తం చేస్తూ మెడికల్ షాపులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని విధివిధానాలు కఠినంగా అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### సౌత్ కొరియా పర్యటనలో భారత దేశ రాయబారి అమిత్ కుమార్‌ను

## కలిసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన బృందం

**మొదటిపేజీ తరువాయి...** ఈసందర్భంగా రాయబారి అమిత్ కుమార్ తెలంగాణ శాసన బృందంతో మాట్లాడుతూ... తాను రెండు సార్లు హైదరాబాద్ సందర్శించానని హైదరాబాద్ నగరం పారి శ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం అని అన్నారు. భారతదేశంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ స్టేట్ అని కితాబిచ్చారు. దక్షిణ కొరియా పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశం, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక రంగంలో అవకాశాలు బాగు న్నాయి, పెట్టుబడులు పెట్టడానికి మంచి వాతావరణం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని తెలంగాణ శాసన బృందం ఈ సందర్భంగా కోరింది.తె లంగాణ శాసన బృందం ఆస్ట్రేలియాలోని సిడ్నీలో జరిగిన 67వ కామన్వెల్త్ పార్లమె ంటరీ అసోసియేషన్ (సిపిఎ) కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అనంతరం కామన్వెల్త్ దేశాల లో స్టడీ టూర్‌లలో భాగంగా న్యూజిలాండ్, జపాన్ దేశాలలో పర్యటించి దక్షిణ కొరియా చేరుకున్నారు.

## లక్ష్మయ్య పార్థివదేహానికి నివాళ్లు



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 15): దోమ మండలపరిధిలోని మోత్కూర్ గ్రామంలో కారుకొండ లక్ష్మయ్య గురువారం రాత్రి మరణించారు. ఈ విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి భౌతిక దేహానికి నివాళులు తెలిపి కుటుంబానికి కేఎస్‌ఆర్ ట్రస్ట్ వ్యవస్థాప కురాలు రాజేశ్వరమ్మ మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో లింగయ్య, గుబ్బప్ప, యాదయ్య, సతీష్, ఆంజనేయులు,కైసర్, కుటుంబ సభ్యులుగ్రామస్తులు పాల్గొన్నారు.

# దిశ జిల్లా కమిటీ మెంబర్‌గా ఏఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జానకిరాం చౌహాన్


దిశా జిల్లా కమిటీ మెంబర్‌గా ఎన్నికైన జానకిరాంచౌహాన్ సన్మానిస్తున్న బిజెపి నాయకులు

కుల్కచర్ల మేజర్ న్యూస్ (నవంబర్ 15): కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధుల గురించి ప్రజల కు తెలియపరుస్తామ ఏఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లా దిశ కమిటీ మెంబర్ జానకి రాంచౌహాన్ అన్నారు. నూతనంగా దిశా జిల్లా కమిటీ మెంబర్గా ఎన్నిక కాబ డిన జానకిరాం చౌహాన్ ను మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి నాయకులు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం విరివిగా నిధులు కేటాయిస్తుందని ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ బియ్యం మహిళల ఆత్మగౌరవంతో జీవించేం దుకు మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు నిధులు కేటాయిస్తుందని ఆయన తెలి పారు తనపై నమ్మకంతో దిశా జిల్లా కమిటీ మెంబర్ గా బాధ్యతలను అప్పగించిన దిశా చైర్మన్ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి,వైస్ చైర్మన్ ఎంపీడీకే అరుణమ్మకి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాదరావు,పరిగి నియోజకవర్గంలోని బిజెపినాయకులకు,కార్యకర్తలకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 15): మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని బొంరెడ్డిపల్లి గ్రామ మంగోని చెరువులో ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన 14వేల500 చేప పిల్లలను నీటిలో వదలడం జరిగింది. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ...గతంలో ఏ ప్రభుత్వం చేయని అనేక సంక్షేమ కార్య క్రమాలు కాంగ్రెస్ హయాంలోనే కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమ ంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, మత్స్య సహకారం సంఘం అధికారులు మునీందర్, వెంకన్న, లక్ష్మి, ఫీల్డ్ ఆఫీసర్ మహేష్, మాజీ ఎంపిటిసి ఆనందం, మండల నాయకులు రామచంద్ర య్య, బసయ్య, అనంతయ్య, జలీల్, ఘనాపూర్ శ్రీనివాస్ యాదవ్, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు మొగులయ్య, మాజి సర్పంచ్ కృష్ణయ్య, నరసింహా రెడ్డి, గ్రామ అధ్యక్షులు మొగులయ్య, బుగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.


చేప పిల్లలను వదులుతున్న కాంగ్రెస్ నాయకులు

### గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు

## ప్రభుత్వ పథకాలను అమలు పరచాలి

**మొదటిపేజీ తరువాయి...**


గిరిజన బాలికల నృత్య ప్రదర్శనను తిలకిస్తున్న అధికారులు

ఈ వేడుకల్లో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోని 100 జిల్లాల గిరిజనులను ఉద్దేశించి మాట్లాడిన సందేశాన్ని దృశ్యమాలిక ద్వారా అధికారులు, గిరిజన ప్రజలు తిలకించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి సభను ఉద్దేశించి మాట్లాడుతూ.. గిరిజన ప్రజలకు మెరుగైన వరుసతుల కల్పనకు దర్తి ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకం ప్రధాన ఉద్దేశమన్నారు. దేశవ్యాప్తంగా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద జిల్లాలో మొదటి దశగా ఎంపికైన 31 ఆవాసాలను అభివృద్ధి పర్చే దిశగా అధికారులు ప్రాధాన్యతపరంగా పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో జీవనోపాధి, త్రాగునీరు, వైద్య సౌకర్యంతో నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా బాలికల నృత్య ప్రదర్శన చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి, ప్రత్యేక అధికారి ఫణి కుమారి, డిఎంహెచ్ఓ వెంకటరమణ, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంక్షేమ అధికారులు, వివిధ గ్రామాల గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

# పట్టుదలకు ప్రతిఫలం...!

- ఎల్లకొండ యువకుడికి గ్రూపు-4 ఉద్యోగం...!
- అభినందనలు తెలిపిన గ్రామస్తులు..తదితరులు...!



నవాబుపేట,మేజర్ న్యూస్ (నవంబర్ 15): పేదరిక జీవనం.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్య.. తల్లిదండ్రులు వ్యవసాయ జీవినం .. అయినా మొక్కవోని పట్టుదలతో చదివి గ్రూప్-4 విజేత లుగా నిలిచి శెభాష్ అనిపించుకున్నాడు. వికారా బాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామానికి చెందిన పెద్దమాల్కు ప్రవీణ్ కుమార్. 2016-17లో డిగ్రీ పూర్తి చేశాడు.రెండుసార్లు కానిస్టేబుల్ పోస్టులకు సిద్ధమైనా రిటన్ టెస్ట్ పరీక్షల్లో విఫలమయ్యాడు. ఈ నేపథ్యంలో గ్రూప్-4లో మెరుగైన మార్కులు సాధించి సిడిఎంఏ శాఖలో జూనియర్ అకౌంటెంట్ ఎంపికయ్యారు.ఇతని తల్లిదండ్రులు కాంతమ్మ వెంకటయ్యలు వ్యవసాయ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.పేద కుటుంబంలో పుట్టిన ప్రవీణ్ కుమార్ పట్టుదలతో చదివి గ్రూప్-4కు ఎంపిక కావడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. అనంత రం గ్రామస్తులు, స్నేహితులు,పలువురు అతనికి అభినందనలు తెలిపారు.

## శ్రీరక్త మైసమ్మ విగ్రహా ప్రతిష్టాపన ఉత్సవాలలో ప్రభుత్వ చీఫ్ విప్ డా.పట్నం మహేందర్




యాలాల్ మేజర్ న్యూస్ (నవంబర్ 15): మండలం పరిధిలో దౌలాపూర్ గ్రామం లో సమీపంలో గ్రామదేవత శ్రీరక్త మైసమ్మ విగ్రహా ప్రతిష్టాపన ముగింపు మహోత్సవంలో కార్యక్రమంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వ శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ... అమ్మవారికి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరితో పాటు తాండూర్ నియోజకవర్గం ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో భక్తి శ్రద్ధలతో ఉండాలని అమ్మవారిని కోరారు.

ఈ కార్యక్రమంలో యాలాల్ మండల నాయకులు మాజీ సర్పంచ్ వడ్డే రాములు, జుంటుపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, రామస్వామి దేవాలయం చైర్మన్ హన్మంతరావు, దేశ్ముఖ్, పి. జైపాల్ రెడ్డి జనార్ధన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బల్వంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, సతీమణి సునీత సంపత్, యువ నాయకులు బిర్కెట్ రఘు దుగ్గాపూర్ బోయిని శ్రీనివాస్, భగవాన్, శివానంద్, మడపతి అగ్గనుర్ సంకేత్, దౌలాపూర్ గ్రామ ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శనివారం
16 నవంబర్ 2024

# బుగ్గజాతరకు పోటెత్తిన భక్తులు

- స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- నీటిగుండంలో స్నానాలు చేసి మొక్కులు తీర్చుకున్న భక్తులు







మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 15) : మండల పరిధిలోని ఆరుట్ల గ్రామానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీ బుగ్గరామలింగేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శుక్రవారం సెలవు దినం కావడంతో భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులతో బుగ్గక్షేత్రం కార్తీకశోభను సంతరించుకుంది. కార్తీక పౌర్ణమి కావడంతో వేకువజామున నుండే భక్తుల తాకిడి ప్రారంభమైంది. తూర్పు నుండి పడమరకు ప్రవహించే నీటి గుండంలో భక్తులు స్నానాలు ఆచరించి రామలింగేశ్వరుడికి ప్రత్యేకపూజలు చేశారు. మరి కొందరు వ్రతాలు నిర్వహించి తమ మొక్కులను చెల్లించారు. దేవాదాయ శాఖ, ఆలయ కమిటి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

★ శ్రీ రామలింగేశ్వరుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి

ఉదయం 7గంటలకు బుగ్గ క్షేత్రానికి చేరుకొని బుగ్గ రామలింగేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని బుగ్గ రామలింగేశ్వరుడిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ క్షేత్రానికి ప్రతి ఏటా భక్తుల తాకిడి పెరుగుతూ ఉందని చెప్పారు. బుగ్గ రామలింగేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. బుగ్గ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని యంత్రాగాన్ని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మండల కేంద్రంలోని కెజిబివి వసతి గృహంలో రూ. 3.50 కోట్లతో అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే వెంట మండల ప్రత్యేకాధికారి సుజాత, ఎంపీడీవో బాల శంకర్, ఎంఈవో రాందాస్, పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ జయమ్మ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, జెనిగె వెంకటేష్, నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

★ పోలీసుల గట్టి బందోబస్తు ఏర్పాటు

బుగ్గ జాతరను ఇబ్రహీంపట్నం ఏసీపీ కెవివి రాజు పర్యవేక్షించి పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా సీఐ మధు నేతృత్వంలో 150 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. జాతరలో 16 సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులను కూడా నియమించారు.

★ జాతర పరిసరాలలో మొబైల్ సిగ్నల్ లేక భక్తుల ఇబ్బందులు

15 రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే బుగ్గ రామలింగేశ్వర జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పుకుంటున్న అధికారులు జాతర పరిసరాలలో మొబైల్ సిగ్నల్ కోసం టవర్ ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలం అవుతున్నారని భక్తులు తెలిపారు. మారుతున్న డిజిటల్ యుగంలో ఎక్కడ చూసినా ఈ రోజుల్లో జనం అంతా ఆన్‌లైన్ ఫోన్ ఫే, గూగుల్ ఫే అని వాడుతున్నారు. జాతరకు వచ్చే భక్తులు డబ్బులు వెంట తెచ్చుకోకపోవడంతో జాతర పరిసరాలలో సిగ్నల్ రాక భక్తులకు, షాపు నిర్వాహకులకు ఇబ్బందులు తప్పడం లేదని, జాతర పరిసరాలలో మొబైల్ టవర్ ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

# కొడంగల్‌లో రైతుల భూములను లాక్కునేందుకు కుట్ర

## ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 15): కొడంగల్ నియోజకవర్గంలో రైతులు, గిరిజనుల భూములు లాక్కునేందుకు కుట్ర జరుగుతుందని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్ ఆరోపించారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫార్మాసిటీ పేరిట గల 14వేల ఎకరాలను పక్కనపెట్టి పేద రైతులు, గిరిజనుల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పేద ప్రజలకు ఇచ్చిన భూములను ఫార్మాసిటీ పేరిట లాక్కోవడం సిగ్గుచేటన్నారు. కొడంగల్‌లోని బాధిత కుటుంబాలను కలిసేందుకు వస్తున్న మహబూబ్‌నగర్ ఎంపీ డి.కె.అరుణను అడ్డుకున్నారని, మరి ఏ హోదాలో ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతిరెడ్డిని నియోజకవర్గంలో తిరగనిస్తున్నారని రాంబల్ నాయక్ ప్రశ్నించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పోలీసు పికెటింగ్ పెట్టి ప్రజలను ఎవరు కలవకుండా చేస్తున్నారన్నారు. గిరిజనులపై పెట్టిన కేసులు, పలు గ్రామాల్లో విధించిన పోలీస్ పికెటింగ్‌లను ఎత్తివేయాలని, లేకపోతే ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చందర్ నాయక్, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డి చొరవతో బాధిత కుటుంబానికి వైద్యఖర్చులు మంజూరు

## – దొడ్లపహాడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏదుల మల్లేష్‌గౌడ్

మాడ్గుల, మేజర్‌న్యూస్(నవంబర్ 14): మాడ్గుల మండలం దొడ్లపహాడ్ గ్రామానికి చెందిన పసునూరి రాజుగౌడ్ భార్య నవనీత అనారోగ్యంతో బాదపడుతూ హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఈ మేరకు నిరుపేద కుటుంబానికి చెందిన నవనీతకు ప్రభుత్వం ద్వారా వైద్య ఖర్చులు మంజూరు చేయించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి విన్నపించడం జరిగిందని దొడ్లపహాడ్ కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏదుల మల్లేష్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు వెంటనే స్పందించిన ఆయన నవనీతగౌడ్‌తో ముఖ్యమంత్రి సహాయనిధికి దరకాస్తు చేయించగా ఆమెకు రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరుచేసిన 27వేల రూపాయల చెక్కును హైద్రాబాద్‌లోని తన నివాసంలో రాజుగౌడ్ తండ్రి పసూనూరి ఇదమయ్యగౌడ్‌కు ఎమ్మెల్యే కసిరెడ్డి అందజేసినట్లు మల్లేష్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేకచొరవతో నవనీతగౌడ్‌కు ప్రభుత్వం ద్వారా వైద్యఖర్చులు మంజూరైనట్లు ఆయన వివరించారు.



# బహుజనులంతా బీఎస్పీ పక్షాన నిలవాలి

- చెన్నారెడ్డి గూడలో సభ్యత్వ నమోదు ప్రారంభం
- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పల్లాటి రాములు



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 15) : బహుజనులంతా బీఎస్పీలో సభ్యత్వం తీసుకొని బహుజన సమాజ్ పార్టీ పక్షాన నిలవాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పల్లాటి రాములు పిలుపునిచ్చారు. మండలంలోని చెన్నారెడ్డి గూడ గ్రామంలో శుక్రవారం సభ్యత్వ నమోదు, జన కళ్యాణ్ దివాస్ ను ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ దేశంలో బహుజనుల హక్కుల కోసం ఒక్క బీఎస్పీ పార్టీ మాత్రమే పోరాడుతుందని, కావునా బహుజనులంతా బీఎస్పీలో సభ్యత్వం తీసుకోవాలని ఆయన కోరారు. సభ్యత్వ కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా విజయవంతంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షుడు వంగల కృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షుడు గుండె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మచ్చ మహేందర్ పాల్గొన్నారు.

# సర్వేకు గైర్హాజరైన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి : కటికల శ్రీహరి



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (నవంబరు15): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల సమగ్ర ఇంటింటికుటంబ సర్వేను నిర్లక్ష్యం చేసి గైర్హాజరైన ఉపాధ్యాయులపై తక్షమే చర్యలు తీసకోవాలని సమాజ్ వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి కటికల శ్రీహరి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి, మండల ప్రత్యేకాధికారి శ్రీలక్ష్మికి సర్వేకు గైర్హాజరైన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కటికల శ్రీహరి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం 75 సంవత్సరాల తర్వాత మొట్టమొదటి సరిగా ప్రజలందరికి ప్రభుత్వ ఫలాలు అందించాలనే లక్ష్యంతో ,సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు అధికారులను నియమించిన అధికారులు మాత్రం సర్వేకు రావడంలేదని అన్నారు. ప్రభుత్వం ప్రాథామిక పాఠశాల నందుపల్లి, మహేశ్వరం, ఎన్‌డి తండా ,తుమ్మలూర్ గ్రామాలకు చెందిన ఉపాధ్యాయులు సమగ్ర కుటంబ సర్వేను నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆదేశాలను వారికి కేటాయించిన గ్రామాల్లో గైర్హాజరైన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

# బీఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా సామ మాణిక్యరెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 15): చేవెళ్ల మండల పరిధిలోని దేవునిఎర్రవల్లి గ్రామ మాజీ సర్పంచ్ సామ మాణిక్యరెడ్డికి బీఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా నియమిస్తూ నామినేటేడ్ పదవి వరించింది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ నగరంలో ఉన్న బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, పలువురు బీజేపీ నాయకుల సమక్షంలో మాణిక్యరెడ్డికి నియమాక పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా మాణిక్యరెడ్డి మాట్లాడుతూ....తనపై నమ్మకంతో నామినేటేడ్ పదవి అప్పగించడంతో తనకు మరింత బాధ్యత పెంచిందన్నారు. తన ఎంపికకు సహకరించిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, బీజేపీ నాయకులు ప్రభాకర్, దేవుని శర్వలింగం, అడేట్లా శ్రీనివాస్, నాగరాజు, జయసింహరెడ్డి, శ్రీశైలం, బాలయ్య, నాగరాజు, జిల్లా యూత్ నాయకుడు మల్గారి వైభవ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# క్రీడాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి

- క్రీడాకారుల కోసం సీఎం ప్రత్యేక శ్రద్ధ పెట్టారు
- తాండూరులో స్టేడియం కోసం ఎన్ని నిదులైన తెస్తా...
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి






తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 15): క్రీడాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని నిదులైన ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నదని, అందుకు గాను ప్రభుత్వం కట్టు బడి ఉన్నదని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. క్రీడాలు, క్రీడా కారుల అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఆయన అన్నారు. తాండూరులోని గౌతమి పాఠశాల గ్రౌండ్‌లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి 68వ స్కూల్ మరియు గేమ్స్ పెడరేషన్ ఇంటర్ డిస్టిక్ ఖోకో టోర్నమెంట్ ప్రోగ్రామ్‌లో శుక్రవారం నాడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ఖోకో టోర్నమెంట్ పోటీలు తాండూరులా జరుగడం అభినందనీయం అని పేర్కొన్నారు. పది ఉమ్మడి జిల్లాల నుండి వచ్చిన విద్యార్థులు ఇక్కడ పోటీల్లో పాల్గొనడం వారికి తగ్గట్లుగా ఇక్కడి అన్నీ సౌకర్యాలు కల్పిస్తున్న గౌతమి స్కూల్ కరస్పండెంట్ మహిపాల్ రెడ్డి ని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అభినందించారు. తాండూరులా స్టేడియం ఏర్పాటు కోసం సరైన స్థలం దొరికితే స్టేడియం నిర్మాణం కోసం ప్రభుత్వం నుండి ఎన్ని నిదులైన తెస్తా అని అన్నారు. కోట్లాది రూపాయల నిధులతో ఇంటిగ్రెటెడ్ పాఠశాల ను యాలాల మండలం దౌలపూర్ ప్రాంతం లా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. తాండూరు పట్టణ సమీపంలో ని కంజాపూర్ హైదరాబాద్ రోడ్ మార్గంలో ఇరవై ఐదు కోట్ల రూపాయలతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించింది అని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే పదకొండు వేల ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని తెలిపారు. మున్ముందు కూడా ప్రభుత్వం వేలాది పోస్ట్‌లు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు క్రీడా కారుల్లో దాగి ఉన్న నైపుణ్యంను వెలికి తీయడానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది అని అన్నారు. వ్యాయమ ఉపాధ్యాయులు ఎంతగానో శ్రామిస్తూ క్రీడా కారులను తయారు చేస్తున్నారని పేర్కొన్నారు. తాండూరు మున్సిపల్ చెర్మన్ శ్రీమతి స్వప్న మాట్లాడుతూ క్రీడాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది అని అన్నారు. క్రీడాల్లో గెలుపు ఓటమి సహజం అని ఓడితే కుంగి పోకుండా మరింత ముందుకు సాగాలి అని ఆమె అన్నారు ఈ సందర్భంగా వ్యాయమ ఉపాధ్యాయులు ఎమ్మెల్యే ను ఎమ్మెల్యే రిటైడ్ వ్యాయమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌతమి పాఠశాల యజమాని పి. మహిపాల్ రెడ్డి, తాండూరు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, నేతలు డాక్టర్ సంపత్ కుమార్, దార సింగ్, నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తూన్న ఎమ్మెల్యే

# శివారాధనతో ఎన్నో శుభాలు కలగుతాయి

- కార్తీకమాసం పరమశివుడికి ప్రీతికరం
- త్రిలింగేశ్వర స్వామిని దర్శించుకున్న పీర్జాజిగూడ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి





మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 15): కార్తీకమాసంలో పరమశివుడిని ఆరాధించడం వలన భక్తులకు ఎన్నో శుభాలు కలుగుతాయాని పీర్జాజిగూడ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అన్నారు. ఈ మేరకు కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని అత్యంత ప్రసిద్ధి గాంచిన దేవాలయం ముదంపల్లి (తాజ్ పూర్) త్రిలింగేశ్వర స్వామిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదలను స్వీకరించారు. అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ కార్తీక మాసంలో శివారాధనకు ఎంతో విశిష్టత ఉందని ఈ మాసంలో ప్రత్యేక పూజలు చేయడం ఎంతో శుభప్రదమని అన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలకు ఆరోగ్యం, శాంతి, సిరిసంపదలు కలగాలనికోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ 20వ డివిజన్ కార్పొరేటర్ కౌడే పోచయ్య, 11వ డివిజన్ కార్పొరేటర్ మద్ది యుగేందర్ రెడ్డి, తాజ్ పూర్ మాజీ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, ఉపసర్పంచ్ ర్యాకల శ్రీనివాస్, యాదాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గిరిప్రసాద్, సాయిలు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవం

- రైతులు దళారులను నమ్మి మోసపోకండి
- పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య

చౌడాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 15): చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్,కన్మన్ కాల్వ,కొత్తపల్లి,మల్కాపూర్ గ్రామాలలో ప్రతి రైతు వరి పంటను చివరి గింజ వరకు కొనాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న టువంటి వరి కొనుగోలు కేంద్రాలను కుల్కచర్ల, చౌడాపూర్ మండలాల పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ మొగులయ్య మాట్లాడుతూ రైతులు ఎవరు దళారులను నమ్మి మోసపోకండి అని అలాగే రైతులు తమ యొక్క వడ్లను ఎండబెట్టి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలలోని అమ్ముకోవాలని ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలుకోరి సన్న వడ్లను కొని క్వింటాల్ కు బోనస్ గా రూ. 500 కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్, దామోదర్ రెడ్డి, నరసింహారెడ్డి, సుదర్శన్ రెడ్డి, సలీం, రాజేందర్ రెడ్డి, శేఖర్, రమేష్, శ్రీకాంత్, నరేందర్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం.


## రైతులు కొనుగోలు కేంద్రాలను
# సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



యాలాల్ మేజర్ న్యూస్ (నవంబర్ 15): మండలం పరిధిలోని దేవనూర్, పేర్కంపల్లి గ్రామాలలో ఐకేపీ, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుక వచ్చి మద్దత్తు ధర పొందాలని అన్నారు. రైతులు వరి ధాన్యాన్ని 17 శాతం తేమతో కొనుగోలు కేంద్రాలకు తీసుక రావాలని,దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని ఆయన తెలిపారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు కలుగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చేర్మెన్ బాల్ రెడ్డి, యాలాల పిఎసిఎస్ చేర్మెన్ సురేందర్ రెడ్డి, టిపిసిసి కార్యదర్శి ధారాసింగ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి,మాజీ కోఆప్షన్ జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా, హన్మంత్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీరక్తమైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



యాలాల్ మేజర్ న్యూస్ (నవంబర్ 15): మండలం పరిధిలోని దౌలాపూర్ గ్రామంలో శ్రీ రక్తమైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ముగింపులో ముఖ్యఅతిథిగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి మహా కుంబాభిషేకంతో ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు ఆలయంలో ఆయన చేత వేద బ్రాహ్మణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, యాలాల పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, వైస్ వడ్డే రాములు,తాండూరు కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు చెన్నారం అనిల్ కుమార్, గురురాజ్ జోషి,అక్బర్ బాబా, హన్మంత్ ముదిరాజ్,సోసైటీ డైరెక్టర్ రాజు, భీమయ్య, కలాల్ చంద్రశేఖర్ గౌడ్, గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# బలవంతంగా భూములు లాక్కోవద్దు




కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 15): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండలంలో రైతుల భూములను బలవంతంగా లాక్కోవద్దని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యంతోనే లగచర్ల ఘటన జరిగిందని ఆరోపించారు.

ఫార్మా బాధిత రైతులు, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేస్తూ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫార్మాను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించాలన్నారు. లేని పక్షంలో రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తామన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే రైతులందరికి మేలు

- ఉమ్మడి రాష్ట్రం మొదలు నేటి తెలంగాణ రాష్ట్రం వరకు రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలే
- రైతులకు ఎరువులు, విత్తనాలు, రాయితీపై యంత్రాలు అందుబాటులో ఉంచింది కాంగ్రెస్ ప్రభుత్వాలే
- అన్నదాతల అభ్యున్నతికి సి.ఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట
- జిల్లాలో నూతనంగా 15 సింగిల్‌విండోల ఏర్పాటుకు కసరత్తు హర్షణీయం : ఇర్విన్ మాజీ సర్పంచ్ గాదెమోని యాదయ్యగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్(నవంబర్ 15): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదలు ప్రస్తుత తెలంగాణ రాష్ట్రం వరకు కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలో రైతులకు మేలు చేకూరిందని మాడ్గుల మండలం ఇర్విన్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నేత గాదెమోని యాదయ్యగౌడ్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతురుణమాఫీని అమలుచేసిందని, గడిచిన పదేండ్లుగా తెలంగాణలో అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ ప్రభుత్వం మాత్రం రైతులను మభ్యపెడుతూ లక్ష రూపాయల రుణమాఫీ పేరిట విడతలవారీ చెల్లింపులతో రైతుల అప్పులు తీరక బ్యాంకు వడ్డీలకే సరిపోయిందని విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీల్లో భాగంగా ఏకకాలంలో రెండు లక్షల రూపాయల లోపు పంటరుణాలను మాఫీ చేసి రైతుపక్షపాత ప్రభుత్వంగా నిరూపించుకున్నదని ఆయన కొనియాడారు. ఈ మేరకు మాజీ సర్పంచ్ గాదెమోని యాదయ్యగౌడ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వాల హాయంలో పంటల సాగులో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు మొదలు ఆధునిక యంత్రాలు రాయితీపై సరఫరా జరిగేదని, గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుబంధు నెపంతో రాయితీపై మంజూరుచేసే యంత్రాలు, పనిముట్లను మరుగునపడేసినట్లు విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన కొనసాగుతున్నదని, రాబోవు నాలుగేండ్లలో అన్నదాతల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇతోధిక ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతుందని యాదయ్యగౌడ్ ధీయా వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాలో అధనంగా 15 సింగిల్‌విండోలు ఏర్పాటుచేసేలా ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపినట్లు వీటిలో ఇర్విన్ కూడ ఉన్నట్లు డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య తెలుపడం జరిగిందని మాజీ సర్పంచ్ యాదయ్యగౌడ్ వివరించారు. మాడ్గుల మండల కేంద్రంలో ఉన్న సింగిల్‌విండోతో పాటు ఇర్విన్‌లో నూతనంగా సింగిల్‌విండో ఏర్పాటుకు చొరవచూపిన డిసిసిబి చైర్మన్ సత్తయ్య, అధికారులతో పాటు కృషిచేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. అంతేగాకుండ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాభిష్టాన్ని గుర్తించి ఇర్విన్ నూతనమండలంగా ఏర్పాటుచేస్తుందని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిపై ఇర్విన్‌తో పాటు పరిసర గ్రామాలు, తాండాల ప్రజలు సంపూర్ణ విశ్వాసం కలిగివున్నట్లు యాదయ్యగౌడ్ వివరించారు.

# మాదిగలది ధర్మ పోరాటం, మాలలది అధర్మ పోరాటం

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగల చిరకాల స్వప్నమైన ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురాకుండా మోసం చేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ పతనం ఖాయమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్, ఎం ఎస్ పి రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగలు అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి మరియు అనుబంధ సంఘాల సమీక్ష సమావేశం బుద్వెల్ లోని అరుంధతి కమ్యూనిటీ హాల్ లో పెంటనోళ్ళ నరసింహా మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ, ఇంజం వెంకటస్వామి మాదిగలు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మీద సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వగానే దేశంలో మొట్ట మొదట స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అమలు చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టడంలో పూర్తిగా విఫలమయ్యాడని అన్నారు. ఎస్సీ వర్గీకరణ లేకుండానే 11062 టిచర్ పోస్టులను భర్తీ చేసి మాదిగలకు రేవంత్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశాడని అన్నారు. రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి కావాలనే ఎస్సీ వర్గీకరణను జాప్యం చేస్తున్నారని అన్నారు. తన రాజకీయ ఎదుగుదలకు పునాదిగా నిలబడిన మాదిగలను దూరం చేసుకుంటే రేవంత్ రెడ్డి రాజకీయంగా పతనం కాక తప్పదని అన్నారు. వెంటనే సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలన్ని నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం పోరాటం తప్ప మాదిగలకు మరో దారి లేదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తరువాత కూడా మాలలు ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేయడం దుర్మార్గం అని అన్నారు. మాదిగల తమకు రావాల్సిన న్యాయమైన హక్కుల కోసం ధర్మ పోరాటం చేస్తుంటే మాదిగలకు న్యాయం దక్కకూడదని కుట్రబుద్ధితో మాలలు అధర్మ పోరాటం చేస్తున్నారని అన్నారు. అయినా ధర్మం గెలిచి తీరుతుందని, ఎస్సీ వర్గీకరణ జరుగుతుందని మాదిగలు నమ్ముతున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మరో పోరాటానికి సిద్ధం కావడానికి ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి మరియు అనుబంధ సంఘాలకు గ్రామ, మండల నూతన కమిటీలను ఏర్పాటు చేసుకొని నిర్మాణం పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కళమండలి అధ్యక్షులు ఎన్ వై అశోక్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ, ఎం ఎస్ పి సీనియర్ నాయకులు మద్దిలేటి మాదిగ, క్యాసారం శంకర్ రావు మాదిగ, ఎం ఎస్ పి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కేశపగా రాంచందర్ మాదిగ, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి భైరపోగు శివకుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున మాదిగ, ఎం ఇ ఎఫ్ సీనియర్ నాయకులూ పోతురాజు యాదన్న, ఎమ్మార్పీఎస్ స్టేట్ సెక్రటరీలు ప్రశాంత్ మాదిగ, సిద్దులు మాదిగ, రామచందర్ మాదిగ, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు భాను మాదిగ, వికారాబాద్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ, ప్రవీణ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యూమరేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి



మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 15): మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీమ మరియు కుల సర్వే ఎన్యురేషన్ ప్రక్రియ సంబంధిత సూపర్‌వైజర్‌లతో అందరితోనూ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సర్వే ను వేగవంతం చేసి పూర్తి చేయాలని కొరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మాలధారణ భక్తుల అభిషేకాలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 15): ఆమనగల్లు పట్టణ సమీపంలోని అయ్యప్పకొండ దేవాలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని అయ్యప్ప మాలధారణ భక్తులకు మాలధారణ గురుస్వామి పోలోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు మాలధారణ భక్తులు, గురుస్వాములు అయ్యప్పస్వామికి అభిషేకాల కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలధారణ గురు స్వాములు, భక్తులు కృష్ణ, అశోక్, నర్సింహ్మా, శ్రీనివాస్‌రెడ్డి, గిరిబాబు, గోపి, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేలో సినినటుడు సుబ్బరాజు వివరాలు సేకరణ




మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 15): తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే ఎన్యురేషన్‌ప్రక్రియలో భాగంగా సిని నటుడు సుబ్బరాజును మణికొండ మున్సిపల్ అధికారులు సర్వే నిర్వహించి వివరాలు తెలుసుకున్నారు.

# గుడిలో ప్రశాంతత.. బడిలో విజ్ఞానం

★ జూనియర్ కళాశాల పునఃనిర్మాణానికి ఎస్.బి.పల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ రూ.5లక్షల విరాళం

★ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు విరాళం చెక్కును అందజేసిన మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్






కొత్తూర్, మేజర్‌న్యూస్ (నవంబర్ 15): శిధిలావస్థకు చేరిన షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పునఃనిర్మాణానికి పూర్వవిద్యార్థులు తోడ్పాటునందించాలని గతంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పిలుపుకు స్పందించిన కొత్తూర్ మండలం ఎస్.బి.పల్లి తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ తనవంతు తోడ్పాటుగా 5లక్షల రూపాయల విరాళం అందజేశారు. ఈ మేరకు శుక్రవారం విరాళం చెక్కును అంబటి ప్రభాకర్ ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడి కన్నా బడి మేలని పెద్దలు ఎందరో అన్నారని,. గుడి ప్రశాంతతను ఇస్తే బడి మాత్రం విజ్ఞానాన్ని పంచుతుందని తెలిపారు. విజ్ఞానంతో ఎక్కడికైనా చేరుకోవచ్చుని, షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పునఃనిర్మాణానికి సుమారు 10కోట్ల రూపాయల వ్యయంతో ఎలాంటి ప్రభుత్వ సహాయం లేకుండ పూర్తిగా విరాళాలతో చేపట్టాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునివ్వడంతో తనవంతుగా ఐదు లక్షల రూపాయల విరాళం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తన పిలుపుకు స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాల పునఃనిర్మాణానికి 5లక్షల రూపాయల విరాళం అందజేసిన మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్‌ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎల్లమోని యాదయ్య, హగ్గునూరి విశ్వం, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతా శివనామస్మరణే...

- హర హర మహాదేవా...శంభో శంకరా అంటూ కీసరగుట్ట మార్మోగింది
- కార్తిక పౌర్ణమి స్వామివారి దర్శనానికి భారిగా తరలివచ్చిన భక్తులు
- తెల్లవారుజాము నుండే ఆలయం వద్ద కార్తిక దీపారాధన
- భక్తుల రద్దీ దృష్ట పకడ్బందిగా బందోబస్తు నిర్వహించిన పోలీస్ శాఖ
- ఉదయం నుండి రాత్రి వరకు

**కీసర నుండి గుట్ట వరకు ట్రాఫిక్ జామ్**

కీసర,మేజర్‌న్యూస్ః
భోలా శంకరుడు, అభిషేకప్రీయుడు, ఆర్ధనాదిశ్వరుడు, జంగమేశ్వరుడులే కాదు ఏ పిలుపుతో పిలిచిన పలికే శంకరుడు ఆ పరమశివుడు నామస్మరణ కీసరగుట్ట పరసరాల్లో హరహర మహాదేవా శంభో శంకర అంటూ మార్మోగింది. కార్తిక మాసం కార్తిక పౌర్ణ దృష్ట్య కీసరగుట్ట ఆలయ పరిసరాలన్ని భక్తులకు కిక్కిరిసిపోయ్యాయి. నగరం చుట్టప్రక్కల నుండి భక్తులు పెద్ద ఎత్తున్న హాజరై తెల్లవారు జామునుండే క్యూలైన్లలో భారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. దర్శిణ గోపురం ముందు చుట్టుప్రక్కల ఉన్న శివలింగాలకు భక్తులు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

**భక్తిభావంతో ఆలయ పరిసరాల్లో భక్తుల కార్తిక దీపారాధన...**

కార్తిక మాసం కార్తిక పౌర్ణమి పురస్కరించుకొని కీసర ఆలయ పరిసరాలన్ని మహిళ భక్తులు కుటుంబసభ్యులతో కార్తిక దీపారధన నిర్వహించి శివనామస్మరణల్లో మునిగిపోయ్యారు. ఆలయ మహామండపం చుట్టపక్కల, ప్రధాన గోపురం ముందున్న శివలింగాలకు పంచామృతాలతో అభిషాకాలు జరిపి నాగమ్మ ఆలయం, హానుమాన్ విగ్రహాల వద్దనున్న పరిసరాల్లో భక్తులు కార్తిక దీపాలు వెలిగించి శివయ్య మీరే మమ్మల్ని చల్లయ్య చూడయ్య అంటూ వేడుకున్నారు.

**భక్తుల రద్దీ దృష్ట పకడ్బందిగా బందోబస్తు నిర్వహించిన పోలీస్ శాఖ...**

గతేడాది కంటే ఈయేడు కీసరగుట్ట కార్తిక పౌర్ణమి దీపారాధనకు భక్తుల సంఖ్య పెరిగిందనే చెప్పుకోవాలి. శుక్రవారం తెల్లవారుజామున 4గంటల సమయం నుండే గర్భగుడిలోని మూలవిరాట్ కు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం నుండి సాయంత్రం వరకు పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని కుషాయిగూడ ఎసిపి మహేశ్‌గౌడ్, కీసర సిఐ ఎ.వెంకటయ్య, ట్రాఫిక్ బృందం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వాహనాలను ఎక్కడికక్కడ నియంత్రించి భక్తులకు అసౌకర్యం కలుగకుండా తగిన చర్యలు తీసుకోగలిగారు. కాగా రాత్రి సమయానికి ఉహించిన దానికంటే వాహనాల సంఖ్య పెరుగడంతో వాహనాలు కీసరగుట్ట కమాన్ నుండి పోలీస్ స్టేషన్ వరకు ట్రాఫిక్ జామ్ అయ్యింది. సింగిల్ రోడ్డు కావడంతో ఈసమస్య ఎదురైందని స్థానికులు పేర్కొంటున్నారు.



గర్భగుడిలోని మూలవిరాట్ స్వామివారు.



కార్తిక దీపారాధన చేస్తున్న భక్తులు.



# దత్త త్రేయ స్వామి వారి సన్నిధిలో మాజీ చెర్మన్ విట్టల్ నాయక్

- ప్రతి ఒక్కరూ సేవకు ముందుకు రావాలి
- అన్నదానం చేసిన విట్టల్ నాయక్



తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 15)ః ప్రతి ఒక్కరూ దైవ భక్తిని పెంపొందించుకొని సేవ కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలి అని తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చెర్మన్ విట్టల్ నాయక్ పేర్కొన్నారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని శుక్రవారం నాడు కర్ణాటక రాష్టం లోని గానుగపూర్‌లో వెలసి ఉన్న దత్త త్రేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విట్టల్ నాయక్ మాట్లాడు తూ అన్నీ దానాల కన్నా అన్నదానం గొప్పది అని అన్నారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు చేయాలి అని అన్నారు. ఆలయ పూజారులు విట్టల్ నాయక్ కుతీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామి వారిని దర్శించున్న వారిలో తాండూరుకు చెందిన కోటం ప్రసాద్, మల్లేశం, భవాని ప్రసాద్‌లు ఉన్నారు విట్టల్ నాయక్ అన్నదానం చేశారు.

# 16న కరీంగుడా ఫీడర్‌లో విద్యుత్ నిలిపివేత

కీసర, మేజర్ న్యూస్:
కరీంగూడ ఫీడర్ నిర్వహణ పనుల కారణంగా 11-కేవీ రాంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో నేడు శనివారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 4:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని కీసర మండల విద్యుత్ ఏఈ మురళీ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.మురళీ కృష్ణ గారు వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ విద్యుత్ అంతరాయం కారణంగా ప్రభావితమయ్యే ప్రాంతాలు:తారక ఎన్‌క్లేవ్, కాకతీయ డైమండ్ కౌంటీ, రాజిరెడ్డి ఎన్‌క్లేవ్, మైత్రి నగర్, భగవాన్ కాలనీ, గ్రీన్ సిటీ, కరిముగూడ, నీలగిరి ఎస్టేట్స్, అక్షయ ఎన్‌క్లేవ్, గోదుమకుంట గ్రామం, కుందన్‌పల్లి గ్రామం.ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, ఆ ప్రాంత ప్రజలు సహకరించాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆదాని కంపెనీ సహకారంతో 50 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం

- ఎమ్మెల్యే సహకారంతో కరన్ కోట్‌ను అభివృద్ధి చేస్తాం
- సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం
- కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు

**మాజీ ఎంపీపీ శరన్ బసప్ప**

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 15)ః
తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సహకారంతో కరణ్ కోట్ గ్రామా సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతామని కరణ్ కోట్ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ శరన్ బసప్ప తెలిపారు. శుక్రవారం కరణ్ కోట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన ప్రజల సమస్యలు వింటూ వారి యొక్క సమస్యల కు పరిష్కారం తెలుపుతూ ప్రతిరోజు 10 గంటల నుండి 12 గంటల వరకు గ్రామ కార్యాలయంలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నారు. గ్రామ ంలో సమస్యలు ఎప్పటికప్పుడు వారి యొక్క సమస్యను రాసుకుంటూ తనతో సాధ్యమైనంత వరకు త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆదాని సిమెంట్ కర్మాగారం( కంపెనీ) ద్వారా 50 లక్షల రూపాయలతో ఇందు స్మశాన వాటిక నుండి బంగారం మా గుడి వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామంలో ఉన్న సమస్యలను త్వరితంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజలకు పేర్కొన్నారు. బంగారమా గుడి నుండి గ్రామ చివరిలో ఉన్న ఊర చెరువు వరకు మురుగు కాలువలు శుభ్రపరచుటకు ప్రతిపాదిస్తున్నట్లు ఎమ్మెల్యేతో నిధులు మంజూరు చేయించుకుంటామని పేర్కొన్నారు.



**లేబర్ కాలనీ కొత్త కాలని ః**

**వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా నీటి సమస్య రాకుండా చర్యలు**

కరెంటు గ్రామంలోని కొత్త కాలనీ లేబర్ కాలనీలో ప్రతి వేసవికాలంలో నీటి సమస్య వస్తు ఉండటంతో ముందస్తుగానే మంచినీటి సమస్య రాకుండా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. కాలనీలో ఉన్న మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రపరచేందుకు ఉన్నత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తానని తెలిపారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని కొంచెం సమయం పడుతుంది అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోని ప్రతి ఇంటికి పథకాలు అందే విధంగా చూస్తానని తెలిపారు తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం విడతలవారీగా వారి యొక్క సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తుందని ప్రజలు సహకరించాలని గుర్తు చేశారు. త్వరలోనే సబ్సిడీపై రైతులకు యంత్రాలను అందించడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తుపాకుల బసప్ప, వెంకటేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ చీర్యాల లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో - కార్తీక పౌర్ణమి వేడుకలు



కీసర,మేజర్ న్యూస్ (నవంబర్, 15):కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో భక్తి పూర్వకంగా ఉత్సవాలు నిర్వహించ బడ్డాయి. ఈ సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. వ్రతాలలో ఆలయ ఫౌండర్ - చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరి, పాల్గొన్నారు.కార్తీక పౌర్ణమి మహాదీప కార్యక్రమం:సాయంత్రం కార్తీక పౌర్ణమి మహాదీపాన్ని చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ గౌడ్ వెలిగించి భక్తులను ఆశీర్వదించారు. ఈ మహోత్సవం ఆధ్యాత్మికతకు నాంది పలుకుతూ భక్తుల మనసులను కొలిచింది.స్వామి వారి అలంకరణలు మరియు ప్రత్యేక పూజలు:దేవాలయం విద్యుత్ దీపాల అలంకరణతో ప్రకాశవంతమై భక్తుల గుండెల్లో ఆహ్లాదాన్ని నింపింది. విశేషంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, హారతులు భక్తుల హర్షధ్వానాల మధ్య ముగిసాయి. కార్తీక పౌర్ణమి వేడుకలు ఆలయాన్ని సందర్శించిన భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించాయి. భక్తుల విశేష పాల్గొనడం ఉత్సవానికి మరింత గొప్పదనాన్ని తీసుకురావడంతో ఈ వేడుకలు విజయవంతమయ్యాయి.



# ఘనంగా శ్రీ తుల్జా భవాని మాత ఎల్లమ్మ దేవస్థానం మహోత్సవం



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

బషీరాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 15)ః బషీరాబాద్ మండల పరిధిలో దామర్ చేడ్ గ్రామంలో శుక్రవారం రోజున శ్రీ తుల్జా భవాని మాత సహిత ఎల్లమ్మ దేవస్థానం 4వ వార్షికోత్సవ జాతర మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుయ్యనీ మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే బుయ్యనీ మనోహర్ రెడ్డినీ పీఠాధిపతి బోయ శ్రీనివాస్ స్వామి ఘనంగా స్వాగతం పలికి వారిని సన్మానించారు.ఈ సందర్భంలో అమ్మవారికి పూజలు చేయించి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సిములు గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జి.మాధవరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు రాము నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.


## సియోల్ (దక్షిణ కొరియా)లో హన్, చియాంగిచాన్

# నదులను సందర్శించిన తెలంగాణ శాసన బృందం



నదునులను పరిశీలిస్తున్న శాసన బృందం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 15):సౌత్ కొరియా దేశ పర్యటనలో భాగంగా శుక్రవారం సియోల్ నగరం లోని హన్ మరియు చియాంగిచాన్ నదులను తెలంగాణ శాసన బృందం సందర్శించారు.తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ , లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి.నరసింహా చార్యులు తదితరులు పాల్గొన్నారు. సియోల్ నగరం మధ్య నుండి ప్రవహించే హన్ నది గతంలో మురికిగా కాలుష్యంతో ఉండేదని ఇరవై సంవత్సరాల క్రితం ప్రభుత్వం నదిని శుద్ధి చేసి పరిసరాలను సుందరంగా తీర్చిదిద్ది, మౌళిక వసతులు కల్పించడంతో పర్యాటక ప్రదేశంగా మారిందని స్థానిక అధికారులు శాసన బృందానికి వివరించారు. అదే విధంగా చియాంగిచాన్ నదీ వెంట మౌళిక వసతులు ఏర్పాటు చేయడంతో పర్యాటకం బాగా అభివృద్ధి చెందిందని స్థానిక ప్రజలు, వ్యాపారులు తెలంగాణ శాసన బృందానికి తెలిపారు. సియోల్ లోని హాన్ నదికి హైదరాబాద్ లోని మూసి నదికి పరిస్థితులు ఒకే విదంగా ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన మూసి పునరుజ్జీవనం, సుందరీకరణ పూర్తయితే మన మూసీ నది కూడా పరిశుభ్రంగా మారడంతో పాటుగా హైదరాబాద్ నగరానికి పర్యాటక ప్రదేశంగా మారుతుందని స్పీకర్ ప్రసాద్ కుమార్ అభిప్రాయ పడ్డారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో జరిగిన 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఏ) కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అనంతరం కామన్వెల్త్ దేశాలలో స్టడీ టూర్ లలో భాగంగా న్యూజిలాండ్, జపాన్ దేశాలలో పర్యటించి దక్షిణ కొరియా చేరుకున్నారు.



## ప్రజలకు ఏంచేశారని ఏడాది ఉత్సవాలు చేస్తారు..?

● హామీల అమలులో రేవంత్ సర్కార్ విఫలం ● రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్ రావు



మాట్లాడుతున్న రాజావరప్రసాద్ రావు

ఫరూఖ్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబరు 15): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని, ఏం మొహం పెట్టుకొని ఏడాది సంబరాలకు సిద్ధమవుతున్నారని రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్ రావు ప్రశ్నించారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదకొండు నెలలు పూర్తయిందని, కానీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో అన్ని శాఖల మంత్రులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని, కరెంటు సమస్యలు మళ్లీ పునరావృతం అవుతున్నాయని అన్నారు. ఇదే విధంగా కొనసాగితే ప్రజలు ప్రశ్నించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఇక కొడంగల్ నియోజకవర్గంలో పేద ప్రజల భూములను లాక్కునేందుకు రేవంత్ రెడ్డి అలజడి సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఏ హోదాలో సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి అధికారిక లాంఛనాలతో కొడంగల్‌లో తిరుగుతున్నారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ గిరిజన నేత చందు నాయక్ తదితరులు ఉన్నారు.

## సిఎం రిలిప్ పండ్ చెక్కులు పంపిణీ...



మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 15)ః మణికొండ మున్సిపల్‌కి చెందిన పేదలకు ఎమ్మెల్యే సిఎం రిలిప్ పండ్ చెక్కులను పంపిణీ చేశారు. శుక్రవారం మణికొండ మున్సిపల్‌కి చెందిన రామక్రిష్ణా 44వేలు, చిత్రపురి కాలనీకి చెందిన రాంమోహన్‌కు 44వేలు, పుప్పాల గూడకు చెందిన యాదమ్మకి 44వేల రూపాయలు మంజూరు కావడంతో స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ భాదితులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్దలతో కార్తీక పౌర్ణమి వేడుకలు

● 365 కార్తీక దీపాలు వెలిగించిన భక్తులు



365 కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 15)ః కార్తీక పౌర్ణమి సందర్భంగా చేవెళ్ల డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో ఉన్న దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయం, శివాలయం, హనుమాన్ దేవాలయం, కొనగట్టు శివాలయం వద్ద భక్తులు ఉదయం తెల్లవారు జాము నుంచి రాత్రి వరకు కార్తీక దీపాలను వెలిగించి తమ మొక్కులు తీర్చుకున్నారు. దీంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు ఉదయాన్నే స్నానం ఆచరించి శివాలయాలకు చేరుకుని అభిషేకాలు నిర్వహించారు. మహిళలు తమ కోరికలు తీరేందుకు కార్తీక దీపాలను వెలిగించడం జరుగుతుందన్నారు. కార్తీక దీపాలను శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి వారి పుష్కరిణిలో వదిలిపెట్టారు. మరికొంత మంది ఇంట్లో నోముల పూజలు, సత్యనారాయణస్వామి వారి వ్రాతాలను నిర్వహించుకున్నారు. దీంతో దైవనామస్మరణతో దేవాలయ ప్రాంగణాలు మార్మోగాయి. కార్తీక పౌర్ణమి సందర్భంగా సున్నపు ప్రవీణ్, హరిక దంపతులు, కుటుంబ సభ్యులు 365కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు తదితరులు ఉన్నారు.



కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

# ఇష్టారాజ్యంగా కుటుంబ సమగ్ర సర్వే

● ప్రజల స్థితిగతులు తెలియకుండానే పాఠశాలలోనే సర్వే ● కలెక్టర్‌కు చెప్పినా భయపడేది లేదంటున్న ప్రధానో పాధ్యాయులు



గ్రామస్తునితో ప్రధానోపాధ్యాడు వాగ్వివాదం.

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 15)ః తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజల స్థితిగతులను తెలుసుకునేందుకు కుటుంబ సమగ్ర సర్వేను చేపట్టేందుకు నిర్ణయించింది. ఇట్టి సర్వే బాధ్యతలను స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు అప్పగించింది. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పాఠశాల కొనసాగించి, మధ్యాహ్నం ప్రతిరోజు 10 కుటుంబాల సర్వే నిర్వహించాలని ప్రతి ఉపాధ్యాయులకు అధికారాలు ఇచ్చింది. సర్వే పనుల్లో ఉండాలన్న ఉద్దేశంతో ఒంటిపూట బడులను కొనసాగించేందుకు విద్యాశాఖ నిర్ణయించింది. ఇవేవీ పట్టించుకోకుండా తాండూరు మండలం మల్కాపూర్ గ్రామంలో ఇంటింటి సర్వే వ్యవహారం వివాదస్పందంగా మారింది. వివరాల్లోకి వెళితే గురువారం రోజు తాండూర్ మండలం మల్కా పూర్ ప్రాథమిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయుడు బాబ్యానాయక్ తో పాటు మరికొంత మంది( ఉపాధ్యాయులు) ఎన్యుమరేటర్లు మధ్యాహ్నం సమయంలో స్థానిక పాఠశాల్లోనే సర్వే చేయడం గమనించిన గ్రామస్తుడు ఇక ఇంటికి రారేమోనని గ్రహించి పాఠశాలకు వెళ్లి ప్రధానోపాధ్యాయుడిని నిలదీశాడు. ప్రతి ఇంటికి వెళ్లి స్వయంగా పరిశీలించి సర్వే చేయాల్సిన ఎన్యుమరేటర్లు పాఠశాలలోనే గ్రామస్తులను అక్కడికి పిలిపించుకుని సర్వే చేయడం ఏంటని ప్రశ్నించాడు. దీంతో ఆగ్రహానికి గురైన ప్రధానోపాధ్యాయుడు బాబ్యా నాయక్ గ్రామానికి చెందిన యువకులను బెదిరించడంతో పాటు కలెక్టర్ కు చెప్పినా ఏమీ కాదు అంటూ హెచ్చరించారని గ్రామ యువకులు చెప్తున్నారు. ఇలా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుడి తీరుపై గ్రామ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అసలే కాయ కష్టం చేసుకునే కుటుంబాలు మావి ఇష్టం వచ్చినట్టు రాస్తే ఎలా అంటూ ఆవేదనకు లోనవుతున్నారు ఇట్టి విషయం పై ఉన్నత అధికారులకు కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు పేర్కొన్నారు.

# జిల్లాలో గ్రూప్-3 పరీక్షకు పటిష్టమైన బందోబస్తే

● జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలు

● జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 15)ః జిల్లా లో ఈ నెల 17, 18వ తేదీలలో జరుగనున్న గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు. అందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.గ్రూప్ -3 సర్వీసెస్ పరీక్షల కోసం జిల్లాలో 31 పరీక్షా కేంద్రాలు నామినేట్ చేశామని తెలిపారు. వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 14,తాండూరు టౌన్ పరిధిలో 11, పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో 05, చన్గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 01 ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో వికారాబాద్ పీఎస్,పరిగి,చన్గోముల్,తాండూరు టౌన్ పీఎస్‌లలో పటిష్టమైన బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. కావున పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎవరు కూడ గుమికుడి ఉండవద్దని సూచించారు.జిరాక్స్ సెంటర్, ఇతర దుకాణాలు మూసి ఉంచాలన్నారు. ప్రశ్నపత్రాల లీకేజీలు, మాల్ ప్రాక్టీస్ వంటి వాటికి ఆస్కారం లేకుండా , పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.మొత్తం జిల్లాలో 118 మంది పోలీస్ అధికారులతో భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని,అందులో 2 సిఐ అధికారులు, 11 మంది ఎస్ఐ అధికారులు, 29 మంది ఏఎస్ఐ/హెచ్‌సి అధికారులు, 76 మంది పోలీస్ కానిస్టేబుల్ అధికారులు ఇట్టి బందోబస్త్ లో పాల్గొంటారని ఆయన తెలిపారు.ఐటబీఇ-3 సర్వీసెస్ పరీక్షలు రాసే అభ్యర్థులు పరీక్షలకు సంబంధించిన నియమ,నిబంధనలు పాటించి అధికారులకు సహకరించాలని, పరీక్ష కేంద్రాలకు చేరుకొనే సమయంలో అభ్యర్థులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితే ఆయా పరిధిలోని పోలీస్ అధికారులకు గాని, డైల్ 100 కు గాని సంప్రదించాలని ఆయన తెలిపారు.

# శంషాబాద్‌లో వైష్ణోయ్ సౌత్ వుడ్స్ విల్లా ఆవిష్కరణ

▶▶ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో వ్యూహాత్మక ప్రదేశం ▶▶ ప్రారంభానికి వెయ్యి మందికి పైగా సందర్శకుల హాజరు

▶▶ మొదటి రోజే 50కి పైగా బుకింగ్‌లు ▶▶ 43.29 ఎకరాల్లో 260 ప్రత్యేక 4 బిహెచ్ కే,5 బి హెచ్ కే విల్లాలు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 15):శంషాబాద్ మామిడిపల్లిలో ప్రత్యేక విల్లా కమ్యూనిటీ వైష్ణోయ్ సౌత్ వుడ్స్ ను శుక్రవారం వైష్ణోయ్ గ్రూప్ సిఎండి వై రవి ప్రసాద్ ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభానికి వెయ్యి మందికి పైగా సందర్శకులను ఆకర్షించి,మొదటి రోజే 50 కంటే ఎక్కువ బుకింగ్ లు వచ్చాయన్నారు. ఈ ప్రాజెక్టు రక్షణకు వైష్ణోయ్ గ్రూప్ తిరుగులేని వారసత్వానికి బలమైన సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. వైష్ణోయ్ సౌత్ వుడ్ స ప్రారంభించిన సందర్భంగా, వైష్ణోయ్ గ్రూప్ వ్యవస్థాపకులు సిఎండి వై రవి ప్రసాద్ మాట్లాడుతూ. విశాలమైన ప్రదేశాలతో ఉత్కంఠభరిత సౌలభ్యాన్ని మిళితం చేయడం అనేది దక్షిణ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ల్యాండ్ స్కిప్ ను మార్చడాన్ని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మార్గదర్శక స్ఫూర్తితో పిల్లను రూపొందించి, కమ్యూనిటీలను పెంపొందించడంలో తిరుగులేని నిబద్ధతతో నాణ్యత విశ్వాసం కోసం, కొత్త ప్రమాణాలను ఏర్పరుస్తూనే ఉంటుందన్నారు. వైష్ణోయ్ సౌత్ వుడ్స్ అనేది 260 అల్ట్రా విలాసమైన విల్లాలు అందించే ప్రీమియం గేటెడ్ కమ్యూనిటీ అని, విశాలమైన ఆకుపచ్చ ప్రదేశాలలో ఆధునిక సౌకర్యాలను మిళితం చేయడానికి ఆలోచనత్మకంగా రూపొందించబడిందని అన్నారు.43.29 ఎకరాల మధ్య ఏర్పాటు చేయబడిన ఈ కమ్యూనిటీ ఇక్కడి నివాసితులకు 300 నుండి 550 చదరపు గజాల వరకు విల్ల పరిమాణాలతో ఉన్నతమైన జీవన అనుభవాన్ని అందిస్తుందన్నారు. ప్రతి విల్లాలో మినీ థియేటర్ గది, విశాలమైన నివాస స్థలాలు, గోల్ఫ్ టర్ఫ్, సెంట్రల్ పార్క్, ప్రశాంతమైన వర్క్ స్టేషన్ లతోపాటు ప్రత్యేకమైన స్కయి బ్రిడ్జితో సహా 50 కంటే ఎక్కువ ప్రపంచ స్థాయి సౌకర్యాలకు ధీటుగా ప్రత్యేక సదుపాయాలు ఉంటాయన్నారు. వ్యూహాత్మకంగా శంషాబాద్ లో నెలకొన్న సౌత్ వుడ్స్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ హైటెక్ సిటీ ప్రముఖ విద్యాసంస్థలకు చేరువలో ఉంటుందన్నారు. వైష్ణోయ్ గ్రూప్ మునుపటి ప్రాజెక్ట్ 2023లో పూర్తయిందని, అది తన కొనుగోలు దారులకు పెట్టుబడి పై ఆకట్టుకుని 100% రాబడిని అందించిందన్నారు. అది వైష్ణోయ్ సౌత్ వుడ్ సమీపం మామిడిపల్లిలో వ్యూహాత్మక ప్రాంతంలో నెలకొందన్నారు. ఈ వ్యూహాత్మక లోకేషన్ అనేది నివాసితులు, ఇన్వెస్టర్లకు ఆకర్షణీయమైన ఎంపికగా మారిందన్నారు. డిసెంబర్ 2027 లో స్వాధీనం చేసుకునే అవకాశంతో, వైష్ణోయ్ సౌత్ వుడ్స్ ఈ అసాధారణమైన కమ్యూనిటీని అన్వేషించడానికి ప్రత్యేకమైన పెట్టుబడి అవకాశాన్ని, విలాసవంతమైన జీవనశైలిని కోరుకునే వారిని ఆహ్వానిస్తుందన్నారు. వైష్ణోయ్ గ్రూప్ సిఎండి వై. రవి ప్రసాద్, డైరెక్టర్లు ఏ కృష్ణారెడ్డి, వై శరత్ చంద్ర, వై హేమచంద్ర మార్గదర్శకంలో 25కు పైగా విజయవంతమైన ప్రాజెక్టులను నిర్మించి, 35 సంవత్సరాల వారసత్వాన్ని కలిగి ఉందన్నారు. నాణ్యత పట్ల అంకిత భావానికి పేరుగాంచిన వైష్ణోయ్ గ్రూప్ విలాస జీవితాన్ని మైలురాయిగా మార్చే లక్ష్యాన్ని పెట్టుకుందన్నారు.

## కుటుంబ సర్వేను పరిశీలించిన తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఐఏఎస్ ఆకునూరి మురళి

- సామాజిక ఆర్థిక సర్వే సమయంలో ప్రతి ఒక్కరు విధిగా పూర్తి వివరాలు అందించాలి - సర్వే రిపోర్ట్ లో కుటుంబ యజమాని చెప్పిన వివరాలు రాయండి ఏది పడితే అది రాసి అమాయక ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు : ఐఏఎస్ ఆకునూరి మురళి





మొయినాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక కుటుంబ సర్వే ను శుక్రవారం తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఐఏఎస్ ఆకునూరి మురళి పరిశీలించారు మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో గత వారం రోజులుగా ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వే ప్రభుత్వ అధికారులు ఏ విధంగా నిర్వహిస్తున్నారు ప్రజలకు సర్వేపై ఎలా అవగాహన కల్పిస్తున్నారు అన్న విషయమై ఆయన పరిశీలించిన అనంతరం గ్రామంలోని పెద్దలను కుటుంబ యజమానులతో మాట్లాడి పూర్తి వివరాలు సర్వే అధికారులకు ఇవ్వాలని తెలిపారు తద్వారా తమ కుటుంబం యొక్క స్థితిగతులు ప్రభుత్వానికి తెలిసి ప్రభుత్వ అందించే పథకాలు వచ్చే అవకాశాలు ఉంటాయని ఆయన గ్రామస్తులకు తెలిపారు సర్వేలో పాల్గొన్న అధికారులను అడిగి ఆయన తెలుసుకున్నారు కుటుంబ సభ్యులకు సర్వేపై ఎలా అవగాహన కల్పించాలో వారికి అర్థమయ్యేలా ఓపికతో సర్వే నిర్వహించాలని అధికారులకు ఆయన సూచించారు ఏది పడితే అది సర్వే రిపోర్ట్ లో రాసి అన్యంపుణ్యం తెలవని అమాయక ప్రజలకు అన్యాయం జరగకుండా చూసే బాధ్యత అధికారుల దేనిని ఆయన అన్నారు ముఖ్యంగా కుటుంబ పెద్దలు కలిసి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్న తర్వాతనే సర్వే ఫామ్ వారి ముందరనే పూరించాలని ఆయన అధికారులకు తెలిపారు ఈ కార్యక్రమంలో కుటుంబ సర్వే అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు.

# పట్టుదలకు ప్రతిఫలం...!

● చెరుకుపల్లి యువకుడికి గ్రూపు-4 ఉద్యోగం ● అభినందనలు తెలిపిన గ్రామస్తులు.. తదితరులు



చెరుకుపల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 15): పేదరిక జీవనం.. తల్లిదండ్రులు వ్యవసాయ జీవినం... అయినా మొక్కవోని పట్టుదలతో చదివి గ్రూప్-4 విజేతగా నిలిచి శెభాష్ అనిపించుకున్నాడు. నల్లగొండ జిల్లా గుండ్లపల్లి మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన నారిమళ్ల ప్రేమ్ సాగర్ 2016లో బీటెక్ జెన్‌టియులో పూర్తి చేశాడు.అప్పటి నుండి ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా చదువు ను కొనసాగిస్తూ.. కాలీ సమయాల్లో చిన్న చిన్న పనులు చేసుకుంటూ 2022లో ఎస్‌పిడిసిఎల్ ఏఈ పరిక్షలో అత్యంత ప్రతిభ చూపెట్టాడు. అందులో ఒక్క మార్క్ తేడాతో ఉద్యోగం చేజారింది. అదేపట్టుదలతో గ్రూప్-4లో మెరుగైన మార్కులు సాధించి జూనియర్ అసిస్టెంట్‌కు ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా ఇతని తల్లిదండ్రులు నారిమళ్ల ఇద్దయ్య, పార్వతమ్మ గారులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామస్తులు, స్నేహితులు, పలువురు అతనికి అభినందనలు తెలిపారు.

## గుడి తండాలో తాగునీటి వాటర్ ట్యాంకు కూల్చివేత



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 15): ఆమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయ తీ పరిధిలోని గుడితండాలో గ్రామానికి త్రాగునీరు అందించే వాటర్ ట్యాంకును తండాకు చెందిన హర్య కూల్చివేసినట్లు గ్రామస్తులు తెలిపారు. గత కొన్ని ఏళ్ల క్రితం గ్రామ ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రభుత్వం గ్రామంలో 25 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన జి ఎల్ ఎస్ ఆర్ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టారు. తండాకు చెందిన హరియా గురువారం ఉద్దేశపూర్వకంగా ట్యాంకును కూల్చివేసినట్లు వారు ఆరోపించారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య ను వివరణ కోరగా సంఘటన తన దృష్టికి వచ్చిందని సదరు వ్యక్తికి నోటీసు జారీ చేశానని వివరించారు. వివరణ అనంతరం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కందుకూరు మేజర్ న్యూస్ (నవంబర్ 15) కందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సంఘ అధ్యక్షులు దేవరశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ.. ఏ గ్రేడ్ సన్న రకం వరి ధాన్యం క్వింటాలికి 2320 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వఇచ్చే బోనస్ 500 రూపాయలు కలుపుకొని క్వింటాలికి 2820 రూపాయలకు సాధారణ రకం వరి ధాన్యం క్వింటాలుకు 2300 రూపాయలకు కొనుగోలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు దళారీల బారిన పడకుండా ఆరుగాలం కష్టించి పండించిన పంటను నాణ్యత ప్రమాణాలతో వ్యవసాయ అధికారుల అనుమతి పొంది కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు.

## రావినారాయణ రెడ్డి కాలనీలో సిపిఐ ఆధ్వర్యంలో ఆచార్య వినోభా బావే వర్ధంతి వేడుకలు



అబ్దుల్లాపూర్ మెట్టు, మేజర్ న్యూస్,( నవంబర్ 15): భూదాన యజ్ఞబోడు వ్యవస్థాపకుడు, భారతదేశ వ్యాప్తంగా గాంధీజీ మార్గదర్శకంలో అహింస మార్గంలో లక్షలాది మంది పేద ప్రజలకు నిలువ నీడ కోసం, జీవన ఉపాధి కోసం భూస్వాముల ద్వారా భూమిని దానంగా పొంది అర్హులకు అందించిన గొప్ప ఉద్యమకర్త ఆచార్య వినోబాభావే అని సిపిఐ రాష్ట్ర నాయకులు ఆందోజ్ రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డి లు అన్నారు. శుక్రవారం ఆయన వర్ధంతి సందర్భంగా వారు వినోభాబావే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం పాపాయిగూడ లోని భూదానభూమి రావి నారాయణ రెడ్డి కాలనీ ఫేస్ -3లో ఆయన స్ఫూర్తితో పేదల కోసం వేసిన గుడిసె వాసుల మధ్యలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్,సైదులు ముదిరాజ్ యేశాల నర్సింహా, నిరంజన్, యాదగిరి, దేవమ్మ, క్రాంతి, వినోద్, గణేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక, వ్యతిరేక నూతన చట్టాలను రద్దు చేయాలి



కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 15) కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేక నూతన చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు . సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక, సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం కందుకూరు పాషా నరహరి స్మారక భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం దుబ్బాక, రామచందర్, పెరుమండ్ల,అంజయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జంగారెడ్డి పాల్గొని మాట్లాడుతూ... నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత దేశంలో రైతు కార్మిక చట్టాలని పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుస్తూ నూతన చట్టాలను తీసుకొచ్చి రైతుల పొట్ట కొట్టే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. నల్ల చట్టాల పేరుతో రైతాంగాన్ని ప్రైవేటుకరించే దానికోసం కృషి చేయడం వల్ల, గత సంవత్సరం పెద్ద ఎత్తున లక్షలాది మంది రైతులు దేశ రాజధాని చుట్టుముట్టి ఆందోళన చేసి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా అనేకమంది రైతులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి గడ్డకట్టే చలిలో 750 మంది రైతులు ప్రాణాలు పోయిన వెనకడుగు వేయకుండా పోరాటం చేసి నరేంద్ర మోడీ ప్రభుత్వం మెడలు వంచారు ఆ పోరాటంతో వెనుకకు తగ్గిన ప్రభుత్వం తాత్కాలికంగా పార్లమెంటులో రద్దు చేస్తున్నట్టు ప్రకటించేసి,మళ్ళీ దాన్ని అమలుపరిచే దాని కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. విద్యుత్ సంస్కరణల బిల్లు పేరుతో, విద్యుత్ రంగాన్ని ప్రైవేటుకరించి రైతాంగాన్ని పొట్ట కొట్టే ప్రయత్నాలు మమ్మురంగా కొనసాగిస్తున్నది అలాగే సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్, రైతు, సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి మధుసూదన్ రెడ్డి గారు, మాట్లాడుతూ... 56 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ల, పేరుతో కార్మికులకు కనీసం సమ్మె చేసే హక్కు లేకుండా, పోరాడే హక్కు లేకుండా, చట్టాలను కాలరాసే, పద్ధతుల్లో 12 గంటల పని విధానాన్ని అమలు చేసే దానికోసం కృషి చేస్తున్నది, పెట్టుబడిదారుల ప్రయోజనాలు కాపాడుతూ కార్మికుల పొట్టలు కొట్టేటువంటి పన్నాగం నరేంద్ర మోడీ ప్రభుత్వం పన్నుతు వారికి ఎలాంటి చట్టాలు లేకుండా వాళ్ళకి ఎట్లాంటి, బెనిఫిట్స్ అందకుండా చట్టాలను నిర్వీర్యపరిచే దాని కోసం ప్రయత్నం చేస్తుందన్నారు. వ్యవసాయ కార్మికుల పుట్టగొట్టే దానికోసం, ప్రతి సంవత్సరం క్రమక్రమేనా వ్యవసాయ కార్మికుల ఉపాధి పని దినాలలో కోత పెడుతూ సరైన నిధులు కేటాయించకుండా ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేదాని కోసం ప్రయత్నాలు చేస్తున్నది. పెద్ద ఎత్తున ధరలు పెంచుతూ పెట్రోల్ డీజిల్ ధరలతో, పాటు దేశంలో పేదోడు కొని తినేటటువంటి నిత్యవసర సరుకులు, రోజువారీగా పెంచుతూ పేద, మధ్య, తరగతి కుటుంబాలు కనీసం బతకడానికి అవకాశాలు లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం కార్మిక కర్షకుల పుట్టగొట్టేటువంటి విధానాలతో, పాటు దేశ ప్రజలందరి మీద అదనపు భారాలు వేసి దానికోసం ప్రయత్నాలు కొనసాగించడాన్ని ప్రజాసంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. నవంబర్ 18 వ తేదీన మోడీ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర సదస్సు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉంటుందని, అలాగే నవంబర్ 26వ తేదీన ఇందిరాపార్కు లో మహా ధర్నా చేపడుతున్నది కాబట్టి రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, పెద్ద ఎత్తున పాల్గొని ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా శ్రామిక మహిళ కన్వీనర్, కవిత, సిఐటియు జిల్లా నాయకులు కీసరి నర్సిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, ఏ కుమార్, రైతు సంఘం మండల కార్యదర్శి బి శ్రీనివాస్, సిఐటియు మండల కన్వీనర్ బుట్టి బాలరాజ్, సిఐటియు జిల్లా నాయకురాలు, స్వప్న, టీ నరసింహ, బుగ్గ రాములు, ఎల్లేష్ ,రైతు, సంఘం నాయకులు, తావు నాయక్, ఐలయ్య, పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 15): ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలను ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈసందర్భంగా స్థానిక భక్త మార్కండేయ స్వామి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు, లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షులు పాపిశెట్టి రాము, శ్వేత దంపతులు, కుటుంబీకులతో కలిసి స్వామివారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీక దీపోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు, పాపిశెట్టి రాము కుటుంబీకులు పాల్గొన్నారు.

# గతంలో నిధులు మంజూరు-ఇప్పుడు పనులు

**★సీసీ రోడ్డు పనులను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 15):గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కృషితో 20లక్షల రూపాయల నిధులు జల్ పల్లి మున్సిపాలిటీ 5వ వార్డులో సిసి రోడ్డు పనులకు మంజూరు చేయించగా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఖాతాల్లో వేసుకుంటుందని జల్ పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమీద్ అన్నారు. మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమీద్, వర్కింగ్ కమిటీ సభ్యులు అలీ మన్సూరి, సయ్యద్ ఆరిఫ్ అలీ, బర్కత్ అలీ, ఫైసల్ ఖాన్ కార్యకర్తలతో కలిసి శుక్రవారం జల్ పల్లి మున్సిపాలిటీ 5వ వార్డులో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మంజూరు చేయించినటువంటి రోడ్లను ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించి తమ ఖాతాల్లో వేసుకుంటుందని అన్నారు. కృషి ఒకరిది ఫలితం మరొకరిది అన్నట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు ఉందని జల్ పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమీద్ తెలిపారు.

# ఇర్విన్‌లో సింగిల్‌విండో ఏర్పాటుకు ప్రతిపాధనలు హర్షణీయం

**– కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సింగిల్‌విండో డైరెక్టర్ సూధిని శేఖర్‌రెడ్డి**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 15): మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలు, తాండాల చిన్న, సన్నకారు రైతుల ప్రయోజనమే లక్ష్యంగా మండల కేంద్రంలో ప్రస్తుతమున్న పిఏసిఎస్‌కు తోడు ఇర్విన్‌లో కొత్తగా సింగిల్‌విండో ఏర్పాటుకు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధికారులు, పాలకవర్గం ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపడం హర్షణీయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఇర్విన్ సింగిల్‌విండో డైరెక్టర్ సూధిని శేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ ఇర్విన్ గ్రామకమిటి గౌరవాధ్యక్షులు బొడ్డు యాదయ్యలు అన్నారు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 37 పిఏసిఎస్‌లు ఉండగా రైతుల ప్రయోజనార్ధం డిసిసిబి అధికారులు, పాలకవర్గం 15 కొత్త సింగిల్‌విండోల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపగా అందులో ఇర్విన్ ఒకటని వారు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం సూధిని శేఖర్‌రెడ్డి, బొడ్డు యాదయ్యలు మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ప్రస్తుతం మాడ్గుల సింగిల్‌విండోలో సభ్యత్వం కలిగిన మండలంలోని మారుమూల గ్రామాలు, తాండాల రైతులు దీర్ఘకాలీక, స్వల్పకాలిక రుణాలు మొదలు సింగిల్‌విండో సేవలను పొందడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఇర్విన్‌లో కొత్తగా సింగిల్‌విండో ఏర్పాటుచేయడం వల్ల ఇర్విన్‌తో పాటు సమీప



గారమపంచాయతిలైన గిరికొత్తపల్లి, రాందుగ్యాల, అందుగుల, కూభ్యతాండ, నర్సంపల్లి, కలకొండ, చంద్రాయన్‌పల్లి, సండ్రాల్లగడ్డ తదితర గ్రామపంచాయతిల రైతులకు దూరభారం తగ్గి మేలు చేకూరుతుందని తెలిపారు. ఇర్విన్‌లో సింగిల్‌విండో ఏర్పాటుకు చొరవచూపిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, డిసిసిబి చైర్మన్, అధికారులకు సూధిని శేఖర్‌రెడ్డి, బొడ్డు యాదయ్యలు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులు విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు

**★నారాయణ సిబిఎస్ఈలో విద్యా అవకాశాలు-భవిష్యత్ ప్రణాళికల సదస్సు**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 15):విద్యార్థులు విద్యాతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని నారాయణ పాఠశాల జిఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు అన్నారు. వనస్థలిపురం నారాయణ సీబీఎస్ఈ పాఠశాలలో ఉన్నత విద్యా అవకాశాలు-భవిష్యత్ ప్రణాళికల గురించి సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణ పాఠశాల జిఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు ముఖ్య అతిథులుగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి,కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వ్యక్తులుగా సిఓ ఆర్ అండ్ డి విజయ్, కళాశాల డీన్ రాధా కిషన్, సిఓ డీన్ పద్మారాణి, ఆర్ అండ్ డి శివరంజని పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు తమ బంగారు భవిష్య సహకారం కోసం ప్రణాళిక, పట్టుదలతో పాటు ఆచరణ,ఆత్మవిశ్వాసం ముఖ్యమని తెలియజేశారు. జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే విద్య అవసరమని, విద్య మనలో అంతర్గతంగా దాగి ఉన్న జ్ఞానాన్ని వెలికితీస్తుందని అన్నారు. అందుకు ఏకాగ్రత అవసరమని విద్య ద్వారా మనం ప్రపంచం యొక్క పరిమితులను అధిగమించే సృజనాత్మకతను పెంచుతుందని తెలియజేశారు. అలాగే ప్రస్తుతం పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించడానికి అవసరమైన సలహాలు సూచనలు అందించి మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం జోన్ ప్రధానోపాధ్యాయులు అను సింగ్, లావణ్య రెడ్డి, బాబ్జి, రవికుమార్, మాధవి, నౌషీన్ ఫాతిమా పాల్గొన్నారు.

# కాశీవిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయంలో ఘనంగా కార్తీక దీపోత్సవం

**★పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తాజా మాజీ సర్పంచ్, ఆలయకమిటిసభ్యులు, భక్తులు**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 15): మాడ్గుల మండలం ఆర్కపల్లి కాశీవిశ్వేశ్వర వీరాంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, తాజా మాజీ కోఆప్షన్ సభ్యులు ఆకుతోట నర్సింహ్మగుప్త, ఆలయకమిటి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాయిబాబాశర్మ ఆధ్వర్యంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు, మహిళలు కోటి వత్తులో దీపోత్సవాన్ని నిర్వహించారు.అంతకుముందు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదికలో వెంకటేశ్వరస్వామి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాశీవిశ్వేశ్వరవీరాంజనేయస్వామి ఆలయకమిటి సభ్యులు, నాయకులు, భక్తులు దండు తిరుపతయ్యగౌ,, సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, దండు శ్రీనివాస్‌గౌడ్, ఏర్పుల తిరుపతయ్య, ఆకుతోట జగన్‌మోహన్ గుప్త, జంగయ్య, బిక్కుగౌడ్, యాదయ్య, అంతిరెడ్డి, పాండయ్య, బిక్కయ్య తదితరులు పాల్గొన్నారు.